# ఓ కార్టూనిస్టుతో పరిచయం



ఒక విలేఖరి: నమస్కారం కార్టూనిస్టు గారూ!

కార్టూనిస్టు: నమస్కారం సార్! ఇలా దయ చేయండి!

ప్ర. థాంక్యూ! కార్టూనిస్టుల సమావేశం సందర్భంగా మిమ్మల్ని మా పాఠకులకు పరిచయం చేద్దామని ఇలా వచ్చాను

జ. అలానా! చాలా సంతోషమండీ! నా పేరు 'జోకుల్రావ్' ఈ పేరుతోనే దేశంలో వుండే పత్రికలన్నింటికీ నా కార్టూన్లు పంపుతుంటాను

ప్ర. మీరు కార్టూన్లు గియ్యడం ఎప్పుడు ప్రారంభించారు?

జ. మెట్రిక్ పాసయి కాలేజీలో చేరిన దగ్గర్నుంచీనండి! మా ప్రిన్సిపాల్‌గారి క్లాసులో ఆయన మీద కార్టూన్ గీస్తుండగా పట్టుబడి, క్లాసు బైటికి గెంటబడిన రోజున మా కాలేజీలో నాకు కార్టూనిస్టుగా పాప్యులారిటీ పెరిగిందండి

ప్ర. అసలు మీలో కార్టూన్లు గియ్యాలనే ఉత్సాహం ఎప్పట్నుంచి మొదలైంది?

జ. చాలా చిన్నప్పట్నుంచేనండి! నా ఆరవయేటనే బొగ్గుముక్కలు, మామిడి జీళ్లు పుచ్చుకుని స్కూలు గోడలమీద, త...మీద ముచ్చటగా బొమ్మలు గీసేవాణ్నండి! అలా చేస్తున్నానని మా నాయనమ్మ న చేతిమీద వో సారి వాత కూడా పెట్టింది!

ప్ర. మీరు గీసే కార్టూను బొమ్మల్లోగానీ, జోకులోగానీ ప్రత్యేకత లేదని కొందరంటారు. దీనికి మీ సమాధానం?

జ. శుద్ధబద్ధం అంటాను! ఇతర కార్టూనిస్టులకూ నాకూ చాలా వ్యత్యాసం వుంది. వాళ్లలా ఏ ఒక్క కార్టూనిస్టు బొమ్మల్నో కాక అందరు కార్టూనిస్టుల బొమ్మల్నీ అనుకరిస్తాను. జోకుల విషయంలో కూడా వాళ్లలా ఇతర భాషలనుంచి కాక ఎప్పుడూ మన భాషలో వచ్చే జోకులనే కాపీ చేస్తుంటాను. ఇవి నా ప్రత్యేకతలు కాదంటారా?

ప్ర. ??? . !!! ! అన్నట్టు మీరు గీసిన కార్టూన్లు పత్రికకు పంపేముందు అవి నిజంగా నవ్వుపుట్టించగలవా లేదా అన్న విషయం వోసారి ఆలోచిస్తారా?

జ. ఆ విషయంలో నేను చాలా శ్రద్ధ తీసుకుంటానండీ! నేను గీసిన కార్టూన్లు పత్రికలకు పంపే ముందు మా ఆవిడకి చూపిస్తాను. వాటిని చూసి పకపకా నవ్వేసిందనుకోండి అవి పంపను. అలా కాక కాసేపు సీరియస్‌గా చూసి పక్కన పెట్టిందనుకోండి అవి పోస్టు చేసేస్తాను.

ప్ర. బేష్! చాలా బావుంది! అన్నట్టు, మీరు ఎక్కువగా వంటింటి కార్టూన్లు ఎందుకు వేస్తుంటారు?

జ. మరేం చెయ్యను? నేను గీసే బజారు కార్టూన్లు, వరండా కార్టూన్లు, బెడ్‌రూమ్ కార్టూన్లు, ఎవరూ ప్రచురించడం లేదు. అదీ గాక, మన భాషలో ఎక్కువగా ఆ కార్టూన్లే వస్తున్నాయి గనక ఎక్కువగా వాటినే కాపీ కొట్టక తప్పడం లేదు మరి!

ప్ర. కార్టూనిస్టుల విషయంలో మన భాషలో వెలువడే పత్రికల గురించి మీ అభిప్రాయం?

జ. అసలు యీ పత్రికల వారి తత్వం నాకర్థం కాదండీ! చాలాసార్లు వీరందరూ కల్సి నా మీద కుట్ర పన్నుతున్నట్టు తోస్తోంది నాకు. నా కార్టూన్లు కొన్నింటిని అసలు ఎవరూ తీసుకోరు. ఇది అన్యాయం కదూ! అందువల్ల నన్నడిగితే, గీసిన ప్రతి ఒక్క కార్టూనూ ఏదో ఒక పత్రిక వాళ్లు ఖాయంగా వేసుకుని తీరాలి! అలా చేసినప్పుడే మన కార్టూనిస్టుల్లో అభివృద్ధి కనపడుతుంది!

ప్ర. ??? !!! . !

జ. అదేవిట్సార్! మాట్లాడరేం? నేనన్నది మీకు నచ్చలేదా?

ప్ర. అబ్బెబ్బే! అదేం కాదులెండి! పోతే మరొక ప్రశ్న. కార్టూనిస్టుగా మీ ధ్యేయం తెల్సుకోవచ్చా!

జ. వీలైనంతవరకు నా కార్టూన్ల ద్వారా సమాజవికాసం కలిగించి, నేటి సమాజంలోని లోటుపాట్లను వెలికితీసి, సమాజాన్ని ఉద్ధరించాలను



ంటున్నాను. ఏ నాటికైనా కార్టూనిస్టులంద
కి మార్గదర్శకుణ్ణవ్వాలని కృషి చేస్తున్నాను
ప్ర. ???!!! కార్టూనిస్టుగా మీరు పొందిన
క మరపురాని అనుభవం ఏదైనా చెప్పండి!
జ. నేను కాపీ చేసిన కార్టూనే మరొక కార్టూ
స్టు పేరుతో మళ్లీ అచ్చయినప్పుడు నాకు మరపు

## కార్టూనిస్టుతో పరిచయం

రాని ఆనందం కలిగింది సార్.

ప్ర. చివరిగా మరొక ప్రశ్న! తెలుగు కార్టూ
నిస్టుల సమావేశానికి మీరు హాజరవుతున్నారా?
జ. ఖాయంగా చెప్పలేనండి! అక్కడ పోలీసు
బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేసినట్లు తె
నప్పుడే మా ఆవిడ ఒన్న పం ం
ప్ర హోహో అలానా! ఎంతో పూ నా ప్ర
లన్నింటికీ అద్వితీయంగా (?) సమాధానాలిచ్చి
దుకు మీకు నా కృతజ్ఞతలు మరి శలవు
జ. శలవ్! **ఎస్. శోభారాణి**




# "నా పంట నాట్యమాడుతూంది... జై కిసాన్ ఎరువుల నుండి వచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇవి "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

## జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ అధిక దిగబడులకు, అధిక లాభాలకు అత్యంత శక్తివంతమైన ఎరువులు






JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు—
కర్నూలు, సికింద్రాబాదు, పంజిం, బెంగళూరు, హుబ్లి, నాగపూరు, పూనా.

లింటాస్ ZUA 47-140 TL